# జయమంగల అట్ఠగాథ

1. బాహుం సహస్సబినిమ్మిత్ సాయుధన్తం,
గిరిమేఖలం ఉదితి-ఘోర-ససేన-మారం
దానాది ధమ్మ విధినా జితవా మునిన్దో,
తం తేజసా భవతు తే 'జయ మంగలాని

2. మారాతిరేక మభియుజ్జిత సబ్బరత్తిం
ఘోరమ్పునాలవక మక్ఖమథద్ధ-యక్ఖం
ఖన్తీ సుదన్త విధినా జితవా మునిన్దో,
తం తేజసా భవతు తే జయమంగలాని

3. నాలాగిరిం గజవరం అతిమత్త భూతం,
దావగ్గి చక్కమసనీవ సుదారుణన్తం
మేతమ్బుసేక విధినా జితవా మునిన్దో
తం తేజసా భవతు తే జయమంగలాని

4. ఉక్ఖిత్త ఖగ్గమతి హత్థ సుదారుణన్తం,
ధావన్తి యోజనపథఙ్గ లిమాలవన్తం
ఇద్ధీభిసఖంత మనో జితనా మునిన్దో,
తం తేజసా భవతు తే జయమంగలాని

5. కత్వాన్ కట్ఠముదరం ఇవ్ గబ్భినియా,
చిఞ్చాయ దుట్ఠ వచనం జనకాయ మజ్ఝే
సన్తేన సోమ విధినా జితవా మునిన్దో,
తం తేజసా భవతు తే జయమంగలాని

6. సచ్చం విహాయ-మతి సచ్చక వాదకేతుం
వాదాభిరో పితమనం అతి అంధభూతం
పఞ్ఞాపదీప జలితో జితవా మునిన్దో,
తం తేజసా భవతు తే జయమంగలాని

7\. నన్దోపనన్ద-భుజగం వివుధం మహిద్ధిం
పుత్తేన థేర భుజగేన దమాపయన్తో
ఇద్ధపదేస విధినా జితవా మునిన్దో
తం తేజసా భవతు తే జయమంగలాని

8\. దుగ్గాహదిట్ఠి భుజగేన సుదట్ఠ హత్థం
బ్రహ్మాం విసుద్ధి జుతిమిద్ధి బకాభిధానం
ఞాణాగదేన విధానా జితవా మునిన్దో
తం తేజసా భవతుతే జయమంగలాని

9\. ఏతాపి బుద్ధ జయమంగల అట్ఠగాథా
యో వాచకో దినదినే సరతే మతన్ది
హిత్వానేక వివిధానిచుపద్దవాని
మోక్ఖం సుఖం అధిగమేయ్య నరో సపఞ్ఞో

(జయమంగల అట్ఠగాథా నిట్ఠితం)

# జయమంగల అట్టగాథ

1. ఏ మునీంద్రు (బుద్ధుడు)డైతే, వేయి భుజాలు కలిగి దృఢమైన ఆయుధాలను ధరించి గిరిమేఖల పేరుగల ఏనుగునెక్కి, అత్యంత భయంకరమైన సేనతో ఉన్న మారుని, తన దానాది ధర్మబలంతో  జయించాడో, అటు వంటి సమ్యక్ సంబుద్ధుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక. మంగళం కలుగుగాక.

2. ఏమునీంద్రుడైతే, మారునికి మించి రాత్రి అంతా యుద్ధం చేయగల మూర్ఖుడు, కఠోర హృదయుడు అయిన అలవాక యక్షుడిని తన సహనశీలతతోను, ఇంద్రియనిగ్రహ బలంతోను, జయించాడో అటువంటి బుద్ధభగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక. మంగళం కలుగుగాక.

3. ఏ మునీంద్రుడైతే, దావానల అగ్నిచక్రంలాంటి, విద్యుత్తు మెరుపులవలె అత్యంత దారుణం, అత్యంత మదోన్మత్తుతో ఉన్న నాలగిరి గజరాజును తన మైత్రీరూప జలవర్షంతో జయించాడో,  అటువంటి బుద్ధభగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక. మంగళం కలుగుగాక.

4. ఏ మునీంద్రుడైతే, చేతిలో ఖడ్గంతో యోజనాలు పరుగెత్తగల అత్యంత భయానకుడయిన అంగులీ మాలుడిని, తన బుద్ధి బలంతో జయించాడో, అటువంటి బుద్ధభగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక, మంగళం కలుగుగాక.

5. ఏ మునీంద్రుడైతే, కడుపుకు కట్టెలు కట్టుకొని సభమధ్యలో గర్భిణీవలె నటించిన చించాట ఆరోపణలను, తన శాంతమైన, సౌమ్యమైన బలంతో జయించాడో, అటువంటి బుద్ధభగ వానుని పరాక్రమం వలన నాకు జయం కలుగు గాక. మంగళం కలుగుగాక.

6. ఏ మునీంద్రుడైతే, సత్యాన్ని విడిచి అసత్యాన్ని పోషిస్తూ, దురభిమాని,వాద-విచార పారాయణుడననే అహంకారంతో పరమ అంధుడు అయిన సచ్చక అనే పేరుగల పరివ్రాజకుని తన ప్రజ్ఞాదీపాన్ని వెలిగించి జయించాడో, అటువంటి బుద్ధభగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగు గాక. మంగళం కలుగుగాక.

7. ఏ మునీంద్రుడైతే, వివిధ రకాలైన మహాజ్ఞానంతో సంపన్నమైన నందోపనంద అనే పేరుగల భుజంగాన్ని స్థవిర మహామొగ్గ ల్యాయనుని పుత్రుని ద్వారా తన బుద్ధిశక్తి ఉపదేశ బలం ద్వారా జయించాడో అటువంటి బుద్ధ భగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక. మంగళం కలుగుగాక.

8. ఏ మునీంద్రుడైతే, భయంకరమైన మిథ్యాదృష్టిరూపి సర్పం ద్వారాకాటు వేయబడి అతి నిర్మలకాంతి, బుద్ధిశక్తితో కూడిన బక అనే పేరుగల బ్రహ్మరూపమైన ఔషధి ఇచ్చి జయించాడో, అటువంటి బుద్ధభగవానుని పరాక్రమం వలన నాకు జయం కలుగుగాక. మంగళం కలుగాగాక.

9. ఏ పాఠకులైతే బుద్ధుని యొక్క ఈ జయమంగళ అట్ఠ గాథను అపూర్వమైన భావంతో ప్రతిదినం పఠిస్తారో, ఆ జ్ఞానం కల వ్యక్తులువివిధరకాల ఉపద్రవాల నుండి ముక్తులై నిర్వాణ సుఖ ప్రాప్తిని పొందుతారు.

(జయమంగళ అట్ఠగాథ సమాప్తం)